@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
COMPLIMENTARY COPY
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం, 09 నవంబర్ 2023 | పేజీలు: 04

# టికెట్లు అమ్ముకునేటోడు రాష్ట్రాన్ని అమ్మడా?

## గాంధీభవన్‌కు తాళాలేసి చేసే ఆందోళనలు కనిపిస్తలేవా..?

ధరణి వద్దన్నోళ్లను బంగాళాకాథంలో విసరేయాలి
అమ్మపేరు...బొమ్మ పేరు చెప్పి దళితులకు మోసం
సింగరేణిని ముంచింది..తెలంగాణను ఆగం చేసింది
చెన్నూరులో చెల్లని వారు బెల్లంపల్లిలో చెల్లుతారా
బెల్లంపల్లి ప్రజాశీర్వద సభలో కాంగ్రెస్‌పై సిఎం కెసిఆర్ ఫైర్



(నేటి ఫోకస్ న్యూస్- బెల్లంపల్లి, నవంబర్8)

కాంగ్రెస్ పార్టీ ఎంత గొప్పదంటే.. పీసీసీ అధ్యక్షుడు టికెట్లు అమ్ముకుంటున్నడని ఆ పార్టీ నేతలే లొల్లిపెడుతున్నరని... గాంధీ భవన్ దగ్గర గేట్లకు తాళాలు వేసి ఆందోళన చేస్తున్నరని సిఎం కెసిఆర్ అన్నా రు.. ఇయ్యాల టికెట్లు అమ్ముకునే టోనికి రాష్ట్రాన్ని అప్పజెప్తె రేపు రాష్ట్రాన్ని అమ్మడా..? పార్టీ టికెట్లు అమ్మేటోళ్లు ఎంత గొప్పోళ్లు అన్నట్టు..? ఇసుంటి గొప్పోళ్లు మనకు కావాల్నా.. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీ కావాల్నా..? దయచేసి ఆలోచించాలన్నారు.. మీ దీవెన ఉంటే తెలంగాణను ఈ దేశంలో నంబర్ వన్ స్టేట్‌గా తీర్చిదిద్దుతామని సీఎం అన్నా రు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో అధికార పార్టీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై కేసీఆర్ సెటైర్లు వేశారు. చెన్నూరులో చెల్లని రూపాయి.. బెల్లం పల్లిలో చెల్లుతదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై సీఎం కేసీఆర్ విమర్శల వర్షం గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు ప్రజల సంక్షేమాన్ని, రైతుల క్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బుధవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లం పల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వాద మిగతా 2లో..

### 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధి

# ట్రైలర్ మాత్రమే..

## పారిశ్రామికవేత్తల సమస్యలన్ని తీరుస్తాం

- విద్యుత్ తగినంత ఉండటం వల్లే పారిశ్రామిక వృద్ధి
- పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో మంత్రి కేటీఆర్



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే.. పారిశ్రామికవేత్తల సమస్యలన్ని తీరుస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఓట్లు కోసం అబద్దం చెప్పట్లేదని స్పష్టం చేశారు. హైదరా బాద్ లోని సోమాజిగూడలోని ఓ హొటల్‌లో పారిశ్రా మిక వేత్తలతో మంత్రి కేటీఆర్ సమావేశ మయ్యా రు. ఈ కార్యక్రమంలో ముందుగా పారిశ్రా మిక వేత్తలు తమ సమస్యలను తెలిపారు. కొత్త పరిశ్ర మలకు ఇచ్చినట్టే పాత కంపెనీలకు రాయి తీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫార్మాతో పాటు, చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రం లో విద్యుత్ తగినంత ఉండటం వల్లే పారిశ్రామిక వృద్ధి సాధ్యమైందని ప్రశంసించారు. కర్ణాటక నుంచి వచ్చిన ఓ నాయకుడికు స్క్రిప్ట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో... మిగతా 2లో..

### బీఆర్ఎస్, కాంగ్రెస్

# డీఎన్ఏలో బీసీ వ్యతిరేకత



- బీసీ, దళితవర్గ వ్యక్తిని సీఎం చేసే దమ్ము బీఆర్ఎస్‌కు ఉందా?
- పూర్తిగా బీజేపీకి అనుకూలంగా పరిస్థితులు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

రాష్ట్రంలో బీసీ లేదా దళితవర్గ వ్యక్తిని సీఎం అభ్యర్థిగా ప్రకటించే దమ్ము బీఆర్ఎస్‌కు ఉందా అని.. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ డీఎన్?ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్?పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని.. మిగతా 2లో..

# మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ బోణీ

- 20 గ్రామ పంచాయతీలు కైవసం చేసుకున్న బీఆర్ఎస్

(నేటి ఫోకస్ న్యూస్-భండారా,నవంబర్8)

మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ బోణీ కొట్టింది. సోమవారం వెలువడిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 20 స్థానాల్లో విజయం సాధించి.. మరాఠా గడ్డపై భారత్ రాష్ట్ర సమితి విజయాన్ని అందుకుంది. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన తర్వాత.. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ దేశరాజకీయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాలకు చెందిన నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ముఖ్యంగా మహారాష్ట్రపై కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. అక్కడ తరచూ సభలు నిర్వహిస్తూ ఆ రాష్ట్ర ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. అక్కడి ప్రజలకు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. తెలంగాణలో అన్ని వర్గాలకు సంక్షేమ మిగతా 2లో..

### సహాయకుడిగా వచ్చే వారికీ

# ఇంక్ తప్పనిసరి..!

- తెలంగాణ ఎన్నికల్లో ఈసీ కీలక నిర్ణయం
- ఎన్నికల్లో కీలక మార్పులు చేసిన ఈసీ




(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

తెలంగాణలో ఎన్నికల ఏర్పాట్లను ఈసీ సమీక్షించింది. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పాటించాల్సిన రూల్స్ విషయంలో కొన్ని సూచనలు, నిబంధనలు జారీ చేసింది ఎన్నికల కమిషన్. తెలంగాణ ఎన్నికల్లో ఈసీ కీలక మార్పులు చేసింది. ఓటు వేయలేని వారికి సహాయకుడిగా వచ్చే వారి కుడి చేతి చూపుడు వేలుకు ఇకపై ఇంకు పెడతారు. సహాయకుడు అదే బూత్‌కు చెందిన ఓటరై ఉండాలి. తన ఓటు వేశాకే మరొకరికి సహాయకుడిగా వెళ్లాలి. ఓటు వేసేటప్పుడు ఎడమ చేయి చూపుడు వేలుకు ఇంకు పెడతారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ కీలక మార్పులు చేసింది. తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. అందరూ ఎన్నికల కోడ్ పాటించాలని సూచించింది మిగతా 2లో..



# నిజామాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం

## కామారెడ్డిలో జోరువానతో రైతుల ఆందోళన రెండ్రోజుల పాటు వర్షాలు ఉంటాయన్న వాతావరణశాఖ

(నేటి ఫోకస్ న్యూస్-నిజామాబాద్,నవంబర్8)

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ, కామారెడ్డి నియోజకవర్గాల్లో జోరు వానతో రైతులు బెంబే లెత్తిపోతున్నారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యం కుప్పలు తడిసి ముద్ధ అవుతుండడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. కాగా, రాష్ట్రంలో నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మిగతా 2లో..

### అధికారంలోకి రాగానే

# ధరణిని రద్దుచేస్తాం..

## మెరుగైన పోర్టల్ అందుబాటులోకి తెస్తాం

- బీఆర్ఎస్ నేతలు ధరణితో భూ దందాలు
- బీఆర్ఎస్ దళితులకు భూములను బీఆర్ఎస్ లాక్కుంటోంది
- బీఆర్ఎస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శలు

(నేటి ఫోకస్ న్యూస్- హైదరాబాద్,నవంబర్8)



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి.. మెరుగైన పోర్టల్ అందుబాటులోకి తెస్తామని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ధరణితో.. భూ దందాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఉట్నూరులో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి.. దాని స్థానంలో మెరుగైన పోర్టల్ తీసుకొస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌నేతలు ధరణిని తెచ్చి.. భూ దందాలకు పాల్పడుతున్నారని రేవంత్ ఆరోపించారు. మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
గురువారం, 09 నవంబర్, 2023

# అధికారంలోకి రాగానే ధరణి రద్దుచేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో ధరణి లేకపోతే.. రైతుబంధు రాదని కేసీఆర్ మాయ మాటలు చెబుతున్నారని రేవంత్?రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో రైతుబంధు వచ్చిందని, 2020లో ధరణి పోర్టల్ అందు బాటులోకి వచ్చిందన్నారు. 2018 నుంచి 2020 వరకు.. ధరణి లేకుండానే రైతుబంధు నిధులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, దళితులకు భూములను ఇచ్చిందన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తెచ్చి భూములను లాక్కుంటోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యా మలం చేసేందుకు ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును ప్రతిపాదించామని రేవంత్?రెడ్డి గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్టు నిర్వహణను చేయలేకపోతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక నిధులను కేటాయిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచుతోందని రేవంత్ ధ్వజమెత్తారు. ఆదివాసీలను, లంబాడీలను కాపాడే పార్టీ.. కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఇరు తెగల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను.. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఖానాపూర్ సభలో ప్రధాని నరేంద్రమోదీపై.. రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన.. సంబంధిత బాధ్యులపై కేంద్రం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. మేడిగడ్డ డ్యాంను పరిశీలించేందుకు వెళ్లాలని.. మోదీని కోరినట్లు పేర్కొన్నారు. కానీ మోదీ మాత్రం నిన్న సభకు వచ్చి వెళ్లిపోయారన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 100 సీట్లలో డిపాజిట్లే రావు.. బీసీ సీఎంను ఎలా చేస్తారని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బీసీ వ్యక్తిని సీఎం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కోట్లు ఉన్నవాళ్లు ఎన్ని నోట్లు ఇచ్చినా తీసుకొని.. ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీకే వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి.. మెరుగైన పోర్టల్ అందుబాటులోకి తెస్తాము. బీఆర్ఎస్ నేతలు ధరణితో.. భూ దందాలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో ధరణి లేకపోతే.. రైతుబంధు రాదని కేసీఆర్ మాయమాటలు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తెచ్చి భూములను లాక్కుంటోందని అన్నారు.

# నిజామాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి..)

ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మధ్య అల్పపీడన ద్రోణి కొనసాగుతున్నది. దీని ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అకాల వర్షాలకు పంటలు దెబ్బతింటుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పాటు వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర కోస్తా తీరంలో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆ ద్రోణి కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురవనున్నట్లు ఐఎండీ తెలిపింది. దక్షిణ మధ్య తెలంగాణ జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే ఛాన్స్ ఉంది. 1వ తేదీ నుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండనున్నట్లు పేర్కొంది. సీజన్స్ లెట్ అక్టోబర్‌లో పడాల్సిన వర్షం నవంబర్‌లో పడుతోందని వాతావరణ శాఖ చెప్పింది. నవంబర్ మూడో వారం నుంచి రాష్ట్రంలో చలి తీవ్రత పెరగనున్నట్లు హెచ్చరించింది. ఈశాన్య రుతుపవనాల కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. వచ్చే రెండు రోజులు రోజులు హైదరాబాద్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్లగొండ, సూర్యాపేట, నారాయణ పేట, రంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లోనూ అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఇక రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు 22 డిగ్రీల సెల్సియస్‌గా పడిపోతాయన్నారు. హైదరాబాద్ సహా పొరుగు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతల్లో స్వల్ప తగ్గుదలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురుస్తాయని చెప్పారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ డీఎన్ఏలో బీసీ వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి..)

కర్ణాటక నుంచి వచ్చిన ఓ నాయకుడికు స్క్రిప్ట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో... తెలంగాణలో 5 గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తున్నట్లు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని.. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే 24 గంటలు నీళ్లు ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. మళ్లీ ప్రభుత్వం రాగానే పారిశ్రామిక వేత్తల సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. ఇండస్ట్రీ పెట్టాలనుకునే వారికి 15 రోజుల్లోనే స్వీయ ధృవీకరణ పత్రాలు ఇస్తున్నామని.. అందుకే ఇతర రాష్ట్రాల నుంచి పారిశ్రామిక వేత్తలు తెలంగాణకు వస్తున్నారని అన్నారు. స్టేబుల్ గవర్నమెంట్.. ఏబుల్ లీడర్?షిప్? వల్లే రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరిగిందని కేటీఆర్ స్పష్టం చేశారు. దిల్లీ, గుజరాత్ నుంచి నాయకులు వచ్చి రాష్ట్రంలో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని నాయకులు ఆరోపిస్తున్నారని.. అబద్ధం వంద సార్లు చెప్తే నిజం అయిపోదని ధ్వజమెత్తారు. రైతుబంధు వల్ల ఎక్కువ భూమి ఉన్న వాళ్లకే లాభం జరుగుతుందని.. అందుకే మళ్లీ ప్రభుత్వంలోకి రాగానే రైతుబంధు కు పరిమితి విధించే అంశంలో పరిశీలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మల్లాపూర్, గాంధీనగర్, జీడిమెట్ల, నాచారం, చర్లపల్లి పారిశ్రామికవాడల ఛైర్మన్లు పాల్గొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరవాత 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినప్పుడు ఎన్నో అనుమానాలు ఉండేవి.. పరిపాలన సాధ్యమవుతుందా అనేవారు. ఎన్నో అనుమానాల మధ్య పరిపాలన ప్రారంభమయింది.. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రెండు రోజులకోకసారి కూడా కరెంట్ లేని పరిస్థితి ఉండేది. ప్రస్తుతం 24 గంటలు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తోందని అన్నారు.








# నామినేషన్ల పర్వం..

- అచ్చంపేటలో ఒకేరోజు ఏడు నామినేషన్ల దాఖలు
- జనసంద్రంగా మారిన అచ్చంపేట పట్టణం
- పోలీసులు, స్పెషల్ పార్టీ టీం బృందం భారీ బందోబస్తు
- అన్ని పార్టీల నేతలకు ఆయా పార్టీ నేతలు, అభిమానులు కార్యకర్తలు ఘన సన్మానాలు
- ఏడు నామినేషన్లు అయ్యావని రిటర్నింగ్ అధికారి గోపి రామ్ వెల్లడి



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 8:** అచ్చంపేట పట్టణంలో బుధవారం బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి, డి.ఎస్.పి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి రావడం జరిగింది. అచ్చంపేట పట్టణం అన్ని పార్టీల కు సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి రావడం పట్ల ఒక్కసారి పట్టణమంతా పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు రావడం పట్ల జనసంద్రంగా మారింది. ముందుగా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవని సతీష్ మాదిగ మొదటి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. తధానంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఒక్క నామినేషన్ వేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు రెండు నామినేషన్ దాఖలు వేయడం జరిగింది. డి.ఎస్.పి అభ్యర్థి చింత సాయిబాబు మొదటి నామినేషన్ వేయడం జరిగింది. బీఎస్పీ పార్టీ అభ్యర్థి మోత్కూరి నాగార్జున రెండు నామినేషన్ దాఖలు వేయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపి రామ్ తెలిపారు.

**నామినేషన్లు వేయడానికి వచ్చిన అభ్యర్థులకు ఘనస్వాగతాలు..**

బుధవారం అచ్చంపేట పట్టణంలో ఒకేరోజు ఏడు నామినేషన్ల దాఖలు వేయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరామ్ తెలిపారు. అన్ని పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఆయా పార్టీల అభ్యర్థులకు పార్టీ నాయకులు నామినేషన్ వేసి బయటికి వచ్చిన అనంతరం విక్టరీ గుర్తు చేయించుకుంటూ వస్తున్న నూతన అభ్యర్థులకు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ పార్టీ అభ్యర్థికి జై జైలు పలికిస్తూ అచ్చంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయా పార్టీల అభ్యర్థులు పూలమాలలు వేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఒక్కసారి అచ్చంపేట పట్టణం అన్ని పార్టీల కు సంబంధించిన నాయకుడు రావడం పట్ల జనసంద్రంగా మారింది. ఒకే రోజు భారత రాష్ట్ర సమితి పార్టీ (బీఆర్ఎస్), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ (కాంగ్రెస్), భారతీయ జనతా పార్టీ (బిజెపి), బహుజన్ సమాజ్వాది పార్టీ (బీఎస్పీ), ధర్మ సమాజ్వాది పార్టీ (డి.ఎస్.పి),లు ఒకే రోజు నలుగురు ఆయా పార్టీల అభ్యర్థులు ఏడు నామినేషన్లు దాకాలు వేయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపి రామ్ తెలిపారు.

**భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎన్నికల నామినేషన్లు..**

అచ్చంపేట పట్టణంలోని ఆర్డిఓ, ఎమ్మార్వో కార్యాలయలలో ఎన్నికల నామినేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో భారీ పోలీసు బందోబస్తు, స్పెషల్ పార్టీ టీం బృందాలతో ఏర్పాటు చేయడం జరిగింది. అచ్చంపేట డిఎస్పి ఎన్నికల పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం నియోజకవర్గంలో ఉన్న 8 మండలాలకు సంబంధించిన ఎస్సైలు, పోలీసు బృందం పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల నామిషన్లు సజావుగా జరిగేందుకు భారీ నిఘ సిసి ఫుటేజ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ కూడా అవంచానీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# టిక్కెట్లు అమ్ముకునేటోడు.. రాష్ట్రాన్ని అమ్మడా?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపైన, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ బాస్ రాహుల్‌గాంధీపైన సీఎం కేసీఆర్ తనదైన శైలిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ధరణిని బంగాళాఖాతంలో ఎయ్యాలె అంటున్నరు. రైతుబంధు దుబారా అని మాట్లాడుతున్నరు. నిజంగానే ధరణిని బంగాళాఖాతంలో ఎయ్యాల్నా..? రైతుబంధు దుబారనేనా..? మీరు బాగా ఆలోచించాలి. ధరణిని తీసేయవద్దంటే, రైతుబంధు ఎప్పటిలాగే కొనసాగాలంటే ఇక్కడ దుర్గం చిన్నయ్యను గెలిపియ్యాలె. దుర్గం చిన్నయ్య లాంటోళ్లు గెలిస్తెనే రేపు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తది. అప్పుడే రైతుబంధు ఎప్పటిలాగే కొనసాగుతది. మేం 24 గంటల కరెంటు ఇస్తుంటే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అంటున్నడు. కేసీఆర్ వేస్టుగ ఇస్తున్నడని హేళన చేస్తున్నడు. నిజంగానే మూడు గంటల కరెంటు సరిపోతదా..? సరిపోదు గదా..? మరి 24 గంటల కరెంటు కొనసాగాలంటె ఏంజెయ్యాలె..? దుర్గం చిన్నయ్యను గెలిపించాలె. లేదంటే కరెంటు కాట గలుస్తది. రైతుబంధుకు రాంరాం. మనం గుద్దేకాడ గుద్దకపోతే ఏమైతది..? తీర్థం పోదాం తిమ్మక్క అంటే వాడు గుల్లె మనం చల్లె. అందుకే ఆలోచించి ఓటేయాలి. మోసపోతె గోసపడ్తుం' అని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. 'కాంగ్రెస్ పార్టీ ఏనాడు రైతుల క్షేమం గురించి పట్టించుకోలే. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు ఇస్తున్నం. రైతబీమా సదుపాయం కల్పిస్తున్నం. కొత్తకుండలో ఈదొచ్చినట్లు తెలంగాణ వచ్చినప్పుడు ఏముండె..? మంచి నీళ్లు లేవు, సాగు నీళ్లు లేవు, పేదవాళ్లు చచ్చిపోవుడు, రైతులు చచ్చిపోవుడు, చేనేత కార్మికులు చచ్చిపోవుడు. చాలా దౌర్భాగ్యమైన పరిస్థితులు ఉండె. ఒక్కొక్కటి సగబెట్టుకుంటూ అవినీతి రహిత పాలన చేస్తుంటే ఇప్పుడు తెలంగాణను ఇంత దూరం తీసుకొచ్చినం. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపియ్యాలె. దయచేసి మీరు ఆలోచన చేయాలని నేను కోరుతున్నా' అన్నారు. 'ఇప్పుడే చిన్నయ్య చెప్పిండు. బెల్లంపల్లిలో ప్రభుత్వ, సింగరేణిలో జాగాలు కలిపి దాదాపు 10 వేల మందికి ఇళ్ల పట్టాలు వచ్చినయన్నడు. ఇంకా కొంత మంది ఉన్నరు సార్ అని చెప్పిండు. వాళ్లందరికి గూడా పట్టాలు ఇప్పిచ్చే బాధ్యత నాది అని నేను హామీ ఇస్తున్నా. ఎవరున్నా మీ ఎమ్మెల్యేగారికి దరఖాస్తు పెట్టుండ్రి. తప్పకుండా వాళ్లందరికీ ఇస్తం అన్నారు.ఇవాళ డబ్బు కట్టలు పట్టుకొని దిగుతున్నరు. ఎన్నికలు అయిపోతే మళ్లీ కనడబరు.. చెన్నూరు ప్రజలు ఈ మనిషిని నాలుగుసార్లు ఓడగొట్టారు. ఇక్కడికి వచ్చిన కాంగ్రెస్ మనిషిని. మరి చెన్నూరులో చెల్లని రూపాయి.. బెల్లంపల్లిలో చెల్లుతుదా..? చెన్నూరులోనే చెల్లకపాయే వాళ్లే తీసికొట్టిరి. మరి బెల్లంపల్లిలో ఉన్న మనం తెలివి తక్కువ వాళ్లమా..? చెన్నూరు కంటే మనం తెలివి గల వాళ్లమే కదా..? మరి రుజువు చేయాలి. అక్కడ చెల్లని రూపాయి ఇక్కడ ఎట్ల చెల్లుతది. వాళ్లు తిరస్కరించిన తర్వాత మనం ఎట్ల గెలిపిస్తాం. ఎలక్షన్ల తర్వాత ఉంటారా..? కడుపునొచ్చినా.. కాళ్లు నొచ్చినా కనబడుతారా..? ఎన్నికలు రాగానే సూట్‌కేసులు పట్టుకోవాలా..? డబ్బు సంచులు పట్టుకోవాలా..? దిగాలా.? వాన్ని వీన్ని కొని గోల్ మాల్ చేయాలా.. ఇదే వారి పని. మంచిగున్న ప్రజా ప్రతినిధులను కొందరిని కొంటున్నారు అని కేసీఆర్ మండిపడ్డారు. చిన్నయ్య నువ్వేం ఫికర్ చేయకు. అమ్ముడుపోతే వాడొక్కడే గడ్డపారలాగా అమ్ముడుపోతడు. ఇవాళ ప్రజల్లో చైతన్యం ఉంది. ప్రజలు నీ పక్షాన ఉంటారు. ప్రజలు న్యాయం చెప్తారు. ఎవడో నలుగురు అమ్ముడుపోయినంత మాత్రాన వాడు తలమాసినోడు అయితడు గానీ మనం కాము. ఈ ప్రజలే మనల్ని కాపాడుతారు. ప్రజల ఆశీర్వాదమే మనకు శ్రీరామరక్ష. కాంగ్రెస్, బీజేపోళ్లకు సెల్ఫ్ ఉండదు. ఢిల్లీలో కట్క వేస్తేనే ఇక్కడ లైట్ వెలుగుతది. మాకు ఎవ్వరూ బాసులు లేరు.. తెలంగాణ ప్రజలే మా బాసులు. మీ అవసరాలు, మంచి చెడు గురించి, మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మేం పని చేస్తున్నామని కేసీఆర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. నాటి కాంగ్రెస్ నేతల చేతగాని తనంవల్లే సింగరేణిలో కేంద్రానికి 49 శాతం వాటా కోల్పోవాల్సి వచ్చిందన్నారు. చేతగాని కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటదని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అమ్మ.. బొమ్మ పేరు చెప్పి దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు.

బెల్లంపల్లి చైతన్యం ఉండే ప్రాంతం. ఇక్కడ ఉద్యమాలు జరిగన ప్రాంతం. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశం లో దళితుల బతుకులు బాగు పడలేదు. తరతరాలుగా, యుగయుగాలుగా అణిచివేతకు గురయ్యారు. తీవ్రమైన వివక్ష ఎదుర్కొన్నారు. ఆనాడే నెహ్రూ దళితుల గురించి అభ్యుదయమైన కార్యక్రమం చేసి ఉంటే ఇవాల్టికి దళితుల బతుకులు ఇలా ఎందుకు ఉండేవి..? దయచేసి ఈ విషయాలు ఆలోచించాలి. ఇది నిజమా..? కాదా..? అమ్మ.. బొమ్మ పేరు చెప్పి దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. దళితుల గురించి ఒక స్పెషల్ గ్రోత్ ఇంజిన్ పెట్టలేదు. అది చేసి ఉంటే దళితుల దుస్థితి ఈ విధంగా ఉండేది కాదు అని కేసీఆర్ పేర్కొన్నారు. 1956 వరకు మన తెలంగాణ మనకు ఉండే. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందేవరు.? గోస పెట్టిందేవరు..? కరువుల పాలు చేసిందేవరు.? ఉన్న తెలంగాణను నాశనం పట్టించి సిటీ కాలేజీ వద్ద ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం జరుగుతుంటే ఏడుగురు విద్యార్థులను పట్టపగలు కాల్చేసి, తెలంగాణ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఆ తర్వాత 56 ఏండ్లు గోస పడ్డాం. ఆ తర్వాత 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చారు. మళ్లీ 2001లో గులాబీ జెండా ఎగురవేస్తే, 2004లో తెలంగాణ ఉద్యమాన్ని చూసి, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తామని చెప్పి టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారు. వాళ్లకు లాభమైంది. 2005, 2006లో తెలంగాణ ఇవ్వలేదు. 15 ఏండ్లు ఏడిపించారు. చివరకు మొండిగా ముందుకు పోతే, కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని ఆమరణ దీక్షకు దిగితే దిగొచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ తర్వాత వెనక్కి తీసుకున్నారు. మళ్లా ఏడాదిన్నర కొట్లాడితే ఉప్పెన మీరు లేస్తే, సకల జనుల సమ్మెతో ఉద్యోగులు కొట్లాడితే అప్పుడు దిగొచ్చి, ఇక దిక్కు లేకుండా అయితామని చెప్పి భయానికి తెలంగాణ ఇచ్చారు. అంటే ఎంత నస్టపరిచారు. నాడు మన తెలంగాణ మనకు ఉంటే ఎక్కడ ఉందుము.. ఏ విధంగా ఉందుము.. ఇది కాంగ్రెస్ అవలంభించే పద్ధతి అని కేసీఆర్ మండిపడ్డారు.

బెల్లంపల్లిలో సీఎం ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'బెల్లంపల్లి, ఇల్లందు తర్వాత ప్రారంభించబడిన రెండవ గని సింగరేణి. నిజాం రాజు పెట్టిన కంపెనీ ఇది. ఈ సింగరేణికి 134 ఏళ్ల చరిత్ర ఉన్నది. తెలంగాణలో 10 కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు ఉన్నది. ఇప్పటివరకు ఒకటిన్నర కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు కూడా వెలికి తీయలే. ఇంకా 8.5 కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు ఉన్నది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతగాక కేంద్రం దగ్గర అప్పులు తెచ్చి?ంది. ఆ అప్పులు తిరిగి కట్టలేక సింగరేణిలో కేంద్రానికి వాటాను కట్టబెట్టింది. సింగరేణిని ఎవడమ్మిండు..? చేతగాక 49 శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు సింగరేణికి రూ.414 కోట్ల లాభం వస్తుండె. తెలంగాణ వచ్చినంక ప్రణాళికతో ముందుకు పోవడంతో, కార్మికులు ఉత్సాహంగా పనులు చేయడంతో ఇప్పుడు రూ.2,200 కోట్ల లాభానికి సింగరేణి చేరుకుంది. కార్మికులకు దసరా, దీపావళి బోనస్ మునుపెన్నడూ మూడునాలుగు వందల కోట్ల రూపాయలు కూడా ఇవ్వలే. ఈ ఏడాది రూ.1000 కోట్ల లాభాలను కార్మికులకు పంచుతున్నం. కాంగ్రెస్ రాజ్యంల లాభాల్లో కార్మికులకు 18 శాతమే వాటా ఇచ్చిండ్రు. ఇప్పుడు 32 శాతం వాటా ఇస్తున్నం. ఒక్కో కార్మికునికి సగటున రూ.2.5 లక్షల వరకు

వస్తున్నది' అని చెప్పారు. 'తెలంగాణను మునగగొట్టింది వాళ్లే. మీ అందరికి తెలుసు. అందుకే బాగా ఆలోచించి ఓటు ఎవరికి వేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్న. సింగరేణిలో 45 వేల మంది కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినం. ఇంక్రిమెంట్‌లు ఇచ్చినం. కాంగ్రెస్ పార్టీ సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను ఊడగొట్టింది. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంకనే డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించినం. అంతకుముందు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కల్పించిన ఉద్యోగాలు కేవలం 6,400. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ కల్పించిన ఉద్యోగాలు 19,400. వాళ్లకు మాకు ఉన్న తేడా ఇది' అని సీఎం అన్నారు.

## ఎన్నికలకు 5వేల మంది తమిళ పోలీసులు

**హైదరాబాద్,నవంబర్8:** ఎన్నికల భద్రతా విధులు చేపట్టేందుకు 5 వేల మంది పోలీసులను పంపించాలని రాష్ట్రప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేఖ రాశారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిజోరం, ఛత్తీస్?ఘడ్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. మిగిలిన రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో ఈ నెల 30వ తేది ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల భద్రతా విధులు చేపట్టేందుకు 5 వేల మంది పోలీసులను పంపాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ విషయమై తమిళనాడు హోంగార్డు విభాగం డీజీపీ వన్నియపెరుమాళ్ అన్ని జిల్లాల ఎస్పీలకు పంపిన సర్క్యులర్‌లో, ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న పోలీసులను ఈ నెల 27వ తేది తెలంగాణకు పంపించాలని పేర్కొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓటెయ్యండి: ఎర్రబెల్లి

**వరంగల్, నవంబర్8:** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని రాయపర్తి మండలం రాగన్నగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమల్లోకి తెచ్చిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కండ్ల ముందు జరిగిన అభివృద్ధి చూసి ఆలోచన చేయాలన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణకు అన్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. మంత్రి వెంట బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి

# తెలంగాణ హైకోర్టు నోటీసులు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. జగన్ అక్రమాస్తుల కేసులపై మాజీ ఎంపీ హరిరామ జోగయ్య వేసిన పిల్‌పై ఈరోజు (బుధవారం) హైకోర్టులో విచారణ జరిగింది. సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రావణ్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. పిల్‌గా పరిగణించేందుకు రిజిస్ట్రీ పేర్కొన్న అభ్యంతరాలపై విచారణ జరిగింది. పిల్‌లో సవరణలను హైకోర్టు పరిగణలోకి తీసుకుంది. జోగయ్య తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలతో తెలంగాణ హైకోర్టు ఏకీభవించింది. ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా పరిగణించేందుకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. హరిరామ జోగయ్య పిల్‌కు నెంబరు కేటాయించాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతివాదులు జగన్, సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ కోర్టులో జగన్ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా ఆదేశించాలని కోర్టుకు జోగయ్య వినతి చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోపే కేసులు తేల్చేలా ఆదేశాలివ్వాలని హైకోర్టును హరిరామ జోగయ్య కోరారు.

# ఎన్నికలకు 5 వేల మంది తమిళ పోలీసులను..



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

ఎన్నికల భద్రతా విధులు చేపట్టేందుకు 5 వేల మంది పోలీసులను పంపించాలని రాష్ట్రప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేఖ రాశారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిజోరం, ఛత్తీస్?ఘడ్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. మిగిలిన రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో ఈ నెల 30వ తేది ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల భద్రతా విధులు చేపట్టేందుకు 5 వేల మంది పోలీసులను పంపాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ విషయమై తమిళనాడు హోంగార్డు విభాగం డీజీపీ వన్నియ పెరుమాళ్ అన్ని జిల్లాల ఎస్పీలకు పంపిన సర్క్యులర్‌లో, ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న పోలీసులను ఈ నెల 27వ తేది తెలంగాణకు పంపించాలని పేర్కొన్నారు.

# ఇది చాలా అవమానకరమైన చర్య

- రష్మిక తప్పుడు వీడియోపై కెటీఆర్ ఆగ్రహం

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)



సినీ నటి రష్మిక మందన్నా డీప్‌ఫేక్ వీడియో వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీ డియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పలు వురు ప్రముఖులు ఇప్పటికే స్పందించారు. టెక్నా లజీ దుర్వినియోగంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై తాజాగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీ ఆర్ స్పందించారు. ఓ నేషనల్ ఛానెల్ నిర్వ హించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. రష్మిక మార్ఫింగ్ వీడియో గురించి ప్రస్తావించారు. అదో అవమానకరమైన చర్యగా అభివర్ణించారు. నటి రష్మిక మందన్నా డీప్‌ఫేక్ వీడియో గురించి వార్తల్లో చూసినట్లు చెప్పారు. అదో చేదు అనుభవమని.. ఓ సెలబ్రిటీని ఈ విధంగా కించపరచడం నిజంగా దారుణమని అన్నారు. ఇలాంటి ఘటనల కట్టడికి చట్టపరంగా చర్యలు తీసుకువస్తే వాటిని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలపై భారత ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొందరు ఆకతాయిలు ఫొటోను మార్ఫింగ్ చేసి ఓ అసభ్యకర వీడియోను సృష్టించారు. వీడియోలో రష్మిక బాగా ఎక్స్‌పోజింగ్ చేసి నట్టు కనిపిస్తుంది. వీడియో చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. రష్మిక ఏంటి.. ఇలా తయారైంది అంటూ మాట్లాడుకున్నారు. దీనిపై అనుమానం వచ్చిన కొందరు నెటిజన్లు.. అసలు నిజాన్ని బయట పెట్టారు. ఇది ఒరిజినల్ వీడియో జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించినదిగా తేల్చారు. ఆమె వీడియోని ఎవరో రష్మిక ఫేస్ తో అనుమానం రాకుండా మార్ఫింగ్ చేసి రిలీజ్ చేసినట్లు గుర్తించారు. దీంతో ఒరిజినల్ వీడియో, రష్మిక డీప్‌ఫేక్ మా ర్ఫింగ్ వీడియోను షేర్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నెటిజన్లే కాదు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా సీరియస్ అయ్యారు. ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను

# చూసి ప్రజలు ఓటేయ్యండి..



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

(నేటి ఫోకస్ న్యూస్-వరంగల్,నవంబర్8)

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ ఎస్ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని రాయపర్తి మండలం రాగన్నగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమల్లోకి తెచ్చిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.కండ్ల ముందు జరిగిన అభివృద్ధి చూసి ఆలోచన చేయాలన్నారు. బీఆర్ ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షింగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణకు అన్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. మంత్రి వెంట బీఆర్ ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## అక్కడ అవార్డులిచ్చారు.. ఇక్కడ

# అసత్య ప్రచారాలు : మంత్రి హరీశ్‌రావు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)



కేసీఆర్ వచ్చాక మంచినీటి సమస్య తీర్చారని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నేడు ఆయన హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో మహిళా సమ్మేళనంలో మాట్లాడుతూ.. హైదరాబాద్ నీటి బిల్లులు కూడా లేవన్నారు. ఇంటింటికి మంచి నీళ్ళు అందించామన్నారు. మిషన్ భగీరథకు కేంద్రం అవార్డుల మీద అవార్డులు ఇచ్చిందన్నారు. కానీ ప్రధాని మోదీ వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. మోదీ ఢిల్లీలో అవార్డులు ఇస్తారని.. హైదరాబాద్‌కు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. మన మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రంలో ఉన్న బీజేపీ కాపీ కొట్టిందన్నారు. కాంగ్రెస్ హయాంలో గల్లికో పేకాట క్లబ్బులు ఉండేవన్నారు. పేకాట క్లబ్బు నుంచి కోట్ల రూపాయలు కాంగ్రెస్ నేతల జేబుకు వెళ్లేవన్నారు. కాంగ్రెస్ మళ్ళీ అధికారం లోకి వస్తే పేకాట క్లబ్బులు వస్తాయన్నారు. కేసీఆర్ వచ్చాక పేకాట క్లబ్బులను ఉక్కు పాదంతో తొక్కేశారని హరీష్ రావు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలు

# రెండు ఒక్కటే : చాడ

(నేటి ఫోకస్ న్యూస్-సిద్దిపేట,నవంబర్8)



హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ నేడు నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్వో కార్యాలయంలో ఆయన తన నామినేషన్ పత్రాలను అందజేశారు. సీపీఐతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో పొన్నం నామినేషన్ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. పొన్నం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం చాడ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో సీపీఐ శ్రేణులు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కృషి చేస్తారన్నారు. అపర భగీరథుడు అని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కృంగిపోయిందన్నారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంత వరదాయని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయలేదని.. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పట్టించుకోలేదని విఫలమయ్యాడని చాడ పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటేనని.. రాష్ట్రంలో ఆ రెండు పార్టీలను ఓడించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పొన్నం ప్రభాకర్ గెలుపు కమ్యూనిస్టుల గెలుపుగా భావిస్తున్నామని చాడ వెంకటరెడ్డి తెలిపారు.

## హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా

# మొదటి సెట్ నామినేషన్ వేసిన పొన్నం

(నేటి ఫోకస్ న్యూస్-సిద్దిపేట,నవంబర్8)

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటి సెట్ నామినేషన్ పత్రాలను పొన్నం ప్రభా కర్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్వో కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డి తో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హుస్నాబాద్ మెట్ట ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందన్నారు. సెంటిమెంట్‌కేమో హుస్నాబాద్ అంటున్నారని.. అభి వృద్ధి అంతా గజ్వేల్, సిద్దిపేటలో చేస్తున్నారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకొని పూర్తి చేస్తా నన్న ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లయిన పూర్తి చేయలేదని పొన్నం పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాం తానికి వెన్నెముక లాంటి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కాబట్టే హుస్నాబాద్ ప్రాంత ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి పలువురు

# సర్పంచులు రాజీనామా..

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్8)

వైరా మండలంలో బీఆర్ఎస్ పార్టీకి పలువురు సర్పంచులు రాజీనామా చేశారు. వారంతా నేడు మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరిపోయారు. నేడు వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు సర్పంచులు చేరారు.

# కేసీఆర్ హెలికాప్టర్‌లో మరోసారి సాంకేతిక లోపం

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)



తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తన పార్టీ ప్రచారంలో వేగం పెంచారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆయన చాపర్ టేకాఫ్ అయ్యేందుకు మెరాయిస్తోంది.దీనిపై అప్రమత్తమైన పైలట్ హెలికాప్టర్‌ను నిలిపివేశారు. తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలో ప్రతి రాజకీయ పార్టీ తమ పార్టీ ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమ య్యాయి. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ దూకుడుగా ముందుకు సాగుతోంది. గత నెలలో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటనలతో బిజీ అయ్యారు. ప్రతి రోజూ మూడు సభలు ఉండేలా ప్రణాళికలు రచించారు. ఇక సభలకు వెళ్లేందుకు ప్రత్యేకంగా హెలికాప్టర్ ఉపయోగిస్తున్నారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో మరోసారి సాంకేతికలోపం తలెత్తింది. దీంతో చాపర్‌ను నిలిపివేశారు పైలట్. మామూలుగా అయితే సిర్పూర్‌లో కేసీఆర్ హెలికాప్టర్ టేకాఫ్ కావాల్సి ఉంది. సాంకేతిక సమస్య తలెత్తడంతో రోడ్డు మార్గం గుండా ఆసిఫాబాద్ బయలుదేరారు కేసీఆర్. ఇలా జరగడం కొత్తేమీ కాదు. గతంలో కూడా కేసీఆర్ చాపర్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. సోమవారం నాడు సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి మహబూబ్ నగర్ పర్యటన కోసం హెలికాప్టర్‌లో బయలుదేరారు కేసీఆర్. అయితే హెలికాప్టర్ పైకి లేచిన కొద్ది సమయానికే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలెట్ వెంటనే అక్కడే సేఫ్ ల్యాండింగ్ చేశారు.

# చదువు లేకపోయినా ఆరుసార్లు ఎమ్మెల్యే

(నేటి ఫోకస్ న్యూస్-ముథోల్, నవంబర్ 8)



చదువుకు ప్రజాసేవకు సంబంధం లేదు. ప్రజలకు సేవ చేస్తే పదువులు వాటంతటఅవే వస్తాయని నిరూపించారు ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి.గెడ్డన్న. ఒక్క ముక్క అక్షరమైనా చదువుకోని ఆయన ముథోల్ నియోజకవర్గం నుంచి ఏకంగా ఆరుసార్లు ఎమ్మె ల్యేగా ఎన్నికయ్యారు. పైగా తొలిసారి పోటీ చేసినప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవమయ్యారు. నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన ఆయన్ని ఒకసారి మంత్రి పదవీ వెతుక్కుంటూ వచ్చింది. గడ్డిగారి గ్డడెన్న నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాంకు చెందిన వారు. ఆయన అసలు పేరు నర్సింహారెడ్డి. దాన్ని గ్డడెన్నగా మార్చుకున్నారు. గ్రామ వార్డు సభ్యుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన గ్డడెన్న... సర్పంచిగా, ముథోల్ పంచాయతీ సమితి చైర్మన్‌గా, భైంసా ఏఎంసీ అధ్యక్షుడిగా పని చేశారు. 1967లో ముథోల్ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవమయ్యారు. 1972, 1977, 1983, 1989, 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 1992లో కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా, హైదరాబాద్ నగర ఇన్‌ఛార్జిగా పని చేశారు. ఆయనకు మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలతో సన్నిహిత సంబంధా లుం డేవి. భైంసా సుద్ద వాగుపై జలాశయాన్ని నిర్మింపజేశారు. అనారోగ్యంతో బాధపడుతూనే 2004 ఏప్రిల్ 21న ఎన్నికల్లో ఓటేసిన నిమిషాల వ్యవధిలోనే తుదిశ్వాస విడిచారు. ఆయన సేవలకు గుర్తింపుగా అప్పటి సీఎం వైఎస్ భైంసా సుద్దవాగు జలాశయానికి గ్డడెన్న పేరు పెట్టారు.

# ఇకపై ట్యాంక్‌బండ్‌పై కేకు కట్టింగులు చేయరాదు...

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ట్యాంక్‌బండ్ మీద ఇకపై కేక్ కటింగ్స్‌ను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పుట్టినరోజు, పెళ్లి రోజు ఇలా ప్రత్యేక సందర్భం ఏదైనా హైదరాబాద్ వాసులు ట్యాంక్‌బండ్‌కు పరుగులు తీస్తుంటారు. అక్కడ అర్ధరాత్రి సమయంలో కేక్ కట్ చేసి పార్టీ చేసుకుంటుంటారు. కేరింతలు, ఫొటోలు, సెల్ఫీలతో నానా హంగామా చేస్తుంటారు. అయితే, ఇలాంటి వేడుకల కారణంగా చుట్టుపక్కల పరిసరాలు కలుషితం అవ్వడమేకాకుండా.. రోడ్డుపై వెళ్తున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ జీహెచ్‌ఎంసీకి, పోలీసులకు స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ ఫిర్యాదులపై ఎట్టకేలకు స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ట్యాంక్‌బండ్‌పై కేక్ కటింగ్స్‌ను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఆ ప్రాంతాన్ని సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నామని.. పరిసరాల్లో చెత్తాచెదారం వేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

(నేటి ఫోకస్ న్యూస్-సంగారెడ్డి,నవంబర్8)

సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి చింతల గట్టు సుధీ, కోహిర్ మాజీ ఎంపీపీ జంపాల అనిత ముదిరాజ్, తెలంగాణ విద్యార్థి పరిషత్ నియోజకవర్గం అధ్యక్షుడు సంపత్, నాయకులు కృష్ణారెడ్డి, వార్డు మెంబర్ రవికుమార్, ప్రణయ్, సునీల్, కన్న తదితరులు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ ఆ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు ఓటేస్తే వచ్చే ప్రయోజనం ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం లభివస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అతి చిన్న నియోజకవర్గంగా చార్మినార్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

రాష్ట్రాన్ని భౌగోళికంగా పరిశీలిస్తే అతి చిన్న నియోజకవర్గం చార్మినార్. ఈ నియోజకవర్గం 5.31 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్నది. అతి పెద్ద నియోజకవర్గంగా ములుగు 3,979 చదరపు కిలోమీటర్లు ఉన్నట్లు అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. అత్యల్పంగా భద్రాచలంలో 1.46 లక్షలు, అత్యధికంగా శేరిలింగంపల్లిలో 6.94 లక్షల మంది ఓటర్లున్నారు. రవాణా, భౌగోళిక పరిస్థితులను బట్టి పాలనను అందరికీ చేరువ చేయాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లాలను పునర్విభజన చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత అనేక శాసన సభ నియోజకవర్గాలు రెండు, మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. 36 శాసన సభ నియోజకవర్గాలు రెండు జిల్లాల పరిధిలో ఉండగా, 8 శాసనసభ నియోజకవర్గాలు మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. 75 శాసనసభ నియోజకవర్గాలు ఒకే జిల్లా పరిధిలో ఉన్నాయి.

# మంత్రి గంగుల కమలాకర్‌కు భారీ ఊరట

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్8)

మంత్రి గంగుల కమలాకర్‌కు భారీ ఊరట లభించింది. ఆయన ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈసీ నిర్ధారించిన వ్యయానికి మించి గంగుల ఖర్చు చేశారని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై కోర్టు తాజాగా విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. సరైన ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. 2018 ఎన్నికల్లో గంగుల పరిమితికి మించి ఎన్నికల ఖర్చు చేశారని పొన్నం ప్రభాకర్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో పిరమితికి మించి ఖర్చు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలు గెలిస్తే అభివృద్ధి ఆగిపోతుంది : మంత్రి గంగుల

(నేటి ఫోకస్ న్యూస్-కరీంనగర్, నవంబర్8)

కరీంనగర్ నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఉదయం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు గెలిస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. కరీంనగర్ శాంతి భద్రతలు బాగుండాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. భూకబ్జా దారులకు ఓటేయ్యద్దని తెలిపారు. కేబుల్ బ్రిడ్జి కూలిపోవాలని కోరుకుంటున్నారా... ప్రతిపక్షాలకు ఇదేం కక్ష అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబుల్ బ్రిడ్జి కూలిపోయెందుకు బండి సంజయ్ ఏమైనా చేస్తారా అని మండిపడ్డారు. తాము అభివృద్ధి చేస్తే.. ప్రతిపక్షాలు విధ్వంసం చేయాలని చూస్తున్నాయన్నారు. ఐదేళ్ల ఎంపీగా సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. ఒకరిద్దరు గెలిస్తే.. బీసీ సీఎం అవుతారా అని నిలదీశారు. బండి సంజయ్ అహంకారిలా మాట్లాడుతున్నారని మంత్రి గంగుల కమలాకర్ విమర్శలు గుప్పించారు.

నేటి ఫోకస్ న్యూస్

గురువారం, 09 నవంబర్, 2023

# మహిళా శక్తిని బలపరిచే సినిమాలను సపోర్ట్ చేసేందుకే వచ్చా : సమంత

**హాలీవుడ్ సూపర్ హీరోస్** చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఉండే క్రేజ్ ఎలాంటిదో మన అందరికీ తెలిసిందే. మళ్లీ చాలా రోజుల తర్వాత అలాంటి చిత్రం 'ది మార్వెల్స్' ప్రేక్షకుల ముందుకు రానుంది. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా 2019లో వచ్చిన కెప్టెన్ మార్వెల్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం రానుంది. 2020లో నియా డకోస్టా దర్శకత్వంలో ప్రారంభమైన ఈ సినిమా ఎట్టకేలకు అన్ని హంగులు పూర్తి చేసుకుని దీపావళి కానుకగా నవంబర్ 10న విడుదలకు సిద్ధమైంది. కెప్టెన్ మార్వెల్‌గా బ్రీ లార్సన్, మిస్ మార్వెల్‌గా ఇమాన్ వెల్లనీ, మొనికాగా తెయోనా పారిస్ నటించిన ఈ చిత్రం ట్రైలర్ తాజాగా విడుదలవగా అన్ని వర్గాల నుంచి మంచి రెస్పాన్స్ వస్తున్నది.

**2019లో వచ్చిన కెప్టెన్** మార్వల్ ప్రపంచవ్యాప్తంగా మంచి విజయం సాధించి నిర్మాతలకు ఊహించని లాభాలను తెచ్చి పెట్టింది. దీంతో ఇప్పుడు రాబోతున్న సినిమాపై అంతటా వీపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఈ క్రమంలో అప్పట్లో భారతదేశంలో స్టార్ హీరోయిన్స్ సమంత , తమన్నా, రకుల్, కాజల్‌తో ప్రచారం చేయించినట్టుగానే ఇప్పుడు విడుదల అవుతున్న 'ది మార్వెల్స్'కు కూడా మరోసారి ప్రమోషన్స్ చేయించాలని అనుకున్నట్లు ఆ చిత్ర యూనిట్ మూడు నెలల క్రితం తెలిపింది. అయితే ప్రస్తుతం సమంత మాత్రమే ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన ఈ ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేసింది.



**ఈ సందర్భంగా ఏర్పాటు** చేసిన కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ మార్వెల్స్, ఎవెంజర్స్ సినిమాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. మహిళా శక్తిని బలపరిచే సినిమాలకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడకు వచ్చానని నేను మార్వెల్ చిత్రాలకు పెద్ద మానిని తెలిపింది. నేను ఓ ఎవెంజర్ అయి నాకో టీమ్ ఉంటే అందులో నా ఫ్యాన్స్ ఉండాలని కోరుకుంటానని, అదే హీరోలు టీమ్‌గా ఉండాలనుకుంటే అల్లు అర్జున్, విజయ్, అలియా, ప్రియాంకా చోప్రా వంటి వారు ఉండాలని కోరుకుంటానంది. కాగా ఈ సినిమాలో కెప్టెన్ మార్వెల్‌తో పాటు మిస్ మార్వెల్, కెప్టెన్ మొనికలు కూడా ఉంటారని ఆ ముగ్గురు కలిసని చేసే పోరాట దృశ్యాలు సినీ అభిమానులను బాగా ఆకట్టుకుంటాయని తెలిపారు.

# అతడి మరణం తట్టుకోలేకపోయా..

## : యాంకర్, నటి ఝాన్సీ

ప్రముఖ యాంకర్, నటి ఝాన్సీ అందరికీ పరిచయస్తురాలు. ఆమె టీవీ వ్యాఖ్యాతగా, చాలా తెలుగు చిత్రాల్లో నటించి తన ప్రతిభ చాటుకున్నారు. అలాగే సామజిక సమస్యల మీద కూడా తనదైన రీతిలో స్పందిస్తూ వుంటారు. ముఖ్యంగా ఆడవాళ్ళ మీద జరిగే ఎటువంటి దాడి అయినా ఆమె ఖండిస్తూ వుంటారు. అటువంటి ఝాన్సీ ఇప్పుడు చాలా ఆవేదనకు గురయ్యారు. తన తమ్ముడు లాంటి శ్రీను, తన వ్యక్తిగత కార్యదర్శి కూడా అయిన అతను ఈరోజు గుండెపోటు వచ్చి మరణించాడు. అందుకు ఝాన్సీ ఎంతో ఆవేదనతో అతని గురించి ఇన్స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు.

"శ్రీను, శ్రీనుబాబు అని నేను ముద్దుగా పిలుచుకునే నా ప్రధాన సపోర్ట్ సిస్టమ్. హెయిర్ స్టైలిస్ట్‌గా అతను నా దగ్గర చిన్నగా ప్రారంభించి, తరువాత నా వ్యక్తిగత కార్యదర్శిగా ఎదిగాడు. అంతే కాకుండా నా పనులన్నీ చూసుకోవటమే కాకుండా, చాలా సమర్థవంతంగా నిర్వహించేవాడు. అతను ఉంటే చాలు నాకు ఎంతో ఉపశమనం, అతనే నా బలం కూడాను. అతను చాలా సౌమ్యుడు, మంచివాడు, నిజాయితీపరుడు, అప్పుడప్పుడూ చమత్కారమైన హాస్యం కూడా మాట్లాడుతాడు. అతను నాకు అన్నిటికంటే ఎక్కువ, నాకు నా కుటుంబానికి అతను సొంత తమ్ముడుగా భావిస్తూ వుంటాను. 35 సంవత్సరాల వయస్సులో, కార్డియాక్ అరెస్టు తో ఈ రోజు ఈ లోకాన్ని విడిచిపెట్టాడు," అని ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు ఝాన్సీ.ల







# వాళ్లకు అసలు బుర్ర పనిచేస్తోందా?

**నేషనల్ క్రష్ రష్మిక** మందన్నా మార్ఫింగ్ వీడియోపై ఒరిజినల్ వీడియోలో ఉన్న జరా పటేల్ స్పందించారు. జరిగిన దానికి చింతిస్తునట్లు చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె ఓ పోస్ట్ చేశారు. జరా పటేల్ బ్రిటిష్ ఇండియన్ ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్. రష్మిక ఇష్యూ గురించి ఆమె ఏమన్నారంటే.. "డీప్ ఫేక్ వీడియో టెక్నాలజీతో నా శరీరానికి ప్రముఖ నటి ముఖాన్ని జోడించగా వైరల్ అయిన వీడియో నా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో నేను చాలా చింతిస్తున్నా. ఇందులో నా ప్రమేయం ఏ మాత్రమూ లేదు. ఈ పరిస్థితి చూస్తుంటే మహిళలు, చిన్నారుల భవిష్యత్ ఏమవుతుందోనని ఆందోళనగా ఉంది. సోషల్ మీడియా వేదికగా ఏది పంచుకోవాలన్నా భయంగా ఉంది. దయచేసి ఇలాంటి వాటిని ఎంకరేజ్ చేయవద్దు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి దాని విషయంలో నిజ నిర్ధారణ ఎంతో అవసరం. మనం ఇంటర్‌నెట్‌లో చూసేది ఏదీ నిజం కాదు" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జరా పటేల్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది.

**ఇదే ఘటనపై** హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా స్పందించారు. 'ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వాళ్లను చూస్తుంటే సిగ్గుగా ఉంది. వాళ్లకు అసలు బుర్ర పనిచేస్తోందా? ఈ ఘటనను ప్రతిఘటిస్తూ గొంతెత్తిన రష్మికకు కృతజ్ఞతలు. మాట్లాడకుండా మౌనంగా ఉంటే ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. చాలా మంది మౌనంగా ఉండిపోతారు. రోజూ ఇంటర్నెట్‌లో కొన్ని వందల మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా హీరోయినలకు సంబంధించి వారి శరీర భాగాలను జూమ్ చేసి మరీ వీడియోలు తయారు చేస్తున్నారు. అసలీ సమాజం ఎటు పోతుంది? మేమంతా వృత్తిరీత్యా నటులమే కావచ్చు కానీ, మేము కూడా మనుషులమే కదా! మౌనంగా ఉండటానికి ఇది సమయం కాదు" అని మృణాల్ ఆగ్రహించింది. అయితే ఈ చర్యను ఖండిస్తూ ఇప్పటికే కేంద్ర ఐటీశాఖ నుంచి అమితాబ్, నాగచైతన్య, చిన్మయి వరకూ రష్మికకు మద్దతుగా నిలిచారు. నిందితులను శిక్షించాలని కోరారు.

# హైదరాబాద్‌కు రెబల్ స్టార్





**రెబల్ స్టార్‌గా, డార్లింగ్‌గా** అభిమానులు పిలుచుకునే ప్రభాస్ చాలా రోజుల తరువాత హైదరాబాదులో అడుగు పెట్టారు. ప్రభాస్ నటించిన 'సలార్' సినిమా డిసెంబర్ 22న విడుదలకి సిద్ధంగా వుంది. ప్రశాంత్ నీల్ దీనికి దర్శకుడు. ఈ సినిమా అనేకసార్లు వాయి దా పడి చివరికి డిసెంబర్ 22 తేదీ ఖరారు చేశారు. అయితే గత కొన్ని రోజుల నుండి ఈ తేదీకి కూడా ఈ సినిమా విడుదల కాదు, మళ్ళీ వాయిదా పడే అవకాశాలు వున్నాయి అని సాంఘీక మాధ్యమంలో వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ హైదరాబాదు రావటంతో ఈ వార్తలకు చెక్ పెట్టినట్టు అయింది. ఈ సినిమా అనుకున్నట్టుగానే డిసెంబర్ 22 న విడుదల సిద్ధం అవుతోందని ప్రభాస్ రాకతో తెలియపర్చినట్టు అయింది. 22 ఈ సినిమాలో ఇంకా రెండు పాటలు చిత్రీకరించాల్సి ఉందని, ఆ రెండు పాటలు రామోజీ ఫిలిం సిటీ లో త్వరలో చిత్రీకరిస్తారని తెలుస్తోంది. ప్రభాస్ కాలుకి సర్జరీ అయిందని, అందుకనే అతని చాలా కాలం ఇటలీలో విశ్రాంతి తీసుకొని ఇప్పుడు హైదరాబాదులో అడుగు పెట్టారు అని తెలుస్తోంది. ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలప్పుడే షా రుఖ్ ఖాన్ 'డంకి' చఆబీనిఎతిసినిమా కూడా విడుదలవుతోంది. ఇలా ఇద్దరి అగ్ర నటుల సినిమాలు ఒకే రోజు విడుదలవడం కొంచెం ఆసక్తికరంగా వుంది. ఎందుకంటే 'సలార్' అన్ని భాషల్లో విడుదలవుతోంది, అలాగే 'డంకి' కూడా. 'సలార్' లో శృతి హాసన్ కథానాయిక, మలయాళం నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు, శ్రీయ రెడ్డి మున్నగు నటులు వున్నారు.